


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

పేజీలు - 08




# తార్‌మార్.. టక్కర్‌మార్

- పోరుమామిళ్ళ మండలం రంగసముద్రంలో భూఅక్రమాలు
- రెవెన్యూ రికార్డులు తారుమారు - రూ.10 కోట్లకుపైగా విలువైన ప్రభుత్వ భూమి కబ్జా?
- చెరువు మట్టితో బహిరంగంగానే చదును
- ఎవరైనా ఫిర్యాదు చేస్తే చూద్దాం.. అంటున్న స్థానిక రెవెన్యూ అధికారులు

కడప - మేజర్‌న్యూస్

ప్రభుత్వ భూమి ఖాళీగా కనిపిస్తే చాలు దర్జాగా కబ్జా చేస్తున్నారు. రికార్డులను తారుమారు చేసి అక్రమిస్తున్నారు. విలువైన స్థలాలను గద్దల్లా తన్నుకుపోతున్నారు. అవినీతి అధికారుల అండతో రెచ్చిపోతున్నారు. నిన్నటి వరకు వైసీపీ నేతలు.. నేడు టీడీపీ నేతలు. అంతే తేడా. ప్రభుత్వ భూముల కబ్జాలు.. అక్రమణలు మాత్రం ఆగడం లేదు. తాజాగా ఇటువంటి తార్‌మార్.. టక్కర్‌మార్ వ్యవహారం పోరుమామిళ్ళ మండలం రంగసముద్రంలో వెలుగులోకి వచ్చింది. రూ.10 కోట్లకుపైగా విలువ చేసే 5 ఎకరాల ప్రభుత్వ భూమి రికార్డులు తారుమారైనట్లు తెలుస్తోంది. రెవెన్యూ అడంగల్‌లో ఒక పేరు, ఏడబ్ల్యు భూమిగా నమోదై ఉండగా 1బిలో ఇతర పేర్లతో పొందుపరిచారు. దీంతో కొంతమంది వ్యక్తులు భూమిని తమ స్వాధీనంలోకి తీసుకుని చదును చేస్తున్నారు. రెవెన్యూ అధికారులను వివరణ కోరితే ఎవరైనా ఫిర్యాదు చేస్తే చూద్దామలే.. అంటూ ఆక్రమణలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మిగతా 2పేజీలో

# మైదలైన.... ఉల్లి కొనుగోలు

**ఉల్లి రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా జాయింట్ కలెక్టరు అదితి సింగ్**



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** జిల్లాలో మార్క్ ఫెడ్ ద్వారా ఇప్పటికే ప్రారంభమైన మైదుకూరు, కమలాపురం ఉల్లి కొనుగోలు కేంద్రాలను ఆయా ప్రాంత ఉల్లి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రైతుల నుండి ప్రభుత్వం చేపడుతున్న ఉల్లి కొనుగోలు ప్రక్రియపై.. జిల్లా ఇంచార్జి కలెక్టరు, జేసీ అదితి సింగ్ సంబంధిత ఉద్యాన, మార్క్ ఫెడ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టరు మాట్లాడుతూ మిగతా 2వపేజీలో

# జిల్లా వ్యాప్తంగా వర్షం

**అత్యధికంగా కడపలో 66.2మి.మీటర్లు**

**ఆర్టీసి బస్టాండ్‌తో సహాలోతట్టు ప్రాంతాలు జలమయం**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

**అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ వర్షం కురిసింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు వర్షం పడింది. మరో 24 గంటల్లో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. జిల్లా మొత్తం 938.6 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కడపలో 66.2 మి.మీటర్లు కురిసింది.**

జూన్ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి ఈనెల 11 నాటికి జిల్లాలో 335.9 మి.మీటర్ల వర్షపాతం కురవాల్సి ఉండగా అందులో 238.9 మి.మీటర్ల వర్షపాతం కురిసినట్లు తెలుస్తోంది. అయితే ఇంకా 28.9 మీ.మీటర్ల లోటు వర్షపాతం ఉంది. గురువారం జిల్లా మొత్తం మీద 938.6 మి.మీటర్లు కురిసింది. అంటే సారిసరిన 26.1 మి.మీటర్లు నమోదైంది. ఇందులో అత్యధికంగా కడపలో 66.2మి.మీటర్ల వర్షపాతం కురిసింది. ఇతర మండలాలను పరిశీలిస్తే.. కడప డివిజన్‌లోని ఖాజీపేటలో 12.2, కమలాపురంలో 6.4, వల్లూరులో 15.4, చెన్నూరులో 10.4, ఒంటిమిట్టలో 43.2, సిద్దవటంలో 12.4, చింతకొమ్మదిన్నెలో 39.6, పెండ్లిమర్రిలో 23.2 మి.మీటర్లు కురిసింది. అదేవిధంగా బద్వేల్ డివిజన్‌లోని మైదుకూరులో 17.4, మఠంలో 8.2, బద్వేల్‌లో 25.4, గోపవరంలో 20.2, అట్లూరులో 24.4, జమ్మలమడుగు డివిజన్‌లోని కొండాపురంలో 58.6, మైలవరంలో 58.6, పెద్దముడియంలో 27.2, రాజుపాళెం 51.2, దువ్వూరులో 56.2, చాపాడులో 7.4, ప్రొద్దుటూరులో 36.8, జమ్మలమడుగులో 40.2, ముద్దనూరులో 63.4, యర్రగుంట్లలో 46.0 మి.మీటర్ల వర్షపాతం నమోదైంది. అదేవిధంగా పులివెందుల డివిజన్‌లోని సింహాద్రిపురంలో 32.4, లింగాలలో 40.2, పులివెందులలో 18.0, వేములలో 10.0, తొండూరులో 18.4, వీరపునాయనిపల్లి 14.6, వేంపల్లెలో 18.0, చక్రాయపేటలో 16.8 మి.మీటర్ల వంతున జిల్లా మొత్తం మీద 938.6 మి.మీటర్ల వర్షం కురిసింది.

## ఈ-నామ్ విధానంతో రైతులకు మంచి ధర



8లో

## ప్రజా తీర్పుతో కూడా మారని వైసీపీ తీరు

**ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి**




2లో

## రెండు రోజుల్లో భూ సమస్యలు పరిష్కారం కావాలి



8లో

# జిల్లాలో ఉల్లి కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

ఒక క్వింటాల్ ఉల్లి ధర రూ.1200 ప్రకారం ఈ- క్రాఫ్ నమోదు చేసుకున్న రైతుల నుండి మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం ఉల్లి పంటను కొనుగోలు చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలోని మైదుకూరు, కమలాపురం నియోజకవర్గ కేంద్రాల్లోని మార్కెట్ యార్డుల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉల్లి కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలోని ఉల్లి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, నాణ్యతను పరిగణలోకి తీసుకుని ఈ కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జేసీ తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఉల్లిపంట పండించిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్ర బాబు, జిల్లా మార్క్ ఫెడ్ అధికారి పరిమళ జ్యోతి, మార్కెటింగ్ ఎడి ఆజాద్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయు ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు అభినందన సన్మానం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులకు పోరుమామిళ్ల ఎస్ టి యు రీజియన్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం జరిగింది. ఎస్టీయు కార్యాలయం నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సంగమేశ్వర్ రెడ్డి,రాష్ట్ర సిపిఎస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం లు మాట్లాడుతూ భావి భారతావనికి ఉత్తమ పౌరులను అందించే నిరంతర శ్రామికులు ఉపాధ్యాయులు అని, అటువంటి ఉపాధ్యాయ వృత్తి మిగిలిన అన్ని వృత్తుల కంటే ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు.ఉపాధ్యాయ,విద్యా రంగ సమస్యలను పరిష్కరించి,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నిరంకుశ ధోరణిలో ఉందన్నారు. ఉపాధ్యాయ సంఘాలుగా, ఉపాధ్యాయులుగా ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.కానీ రకరకాల బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి పెంచడమే కాకుండా, ఆర్థికపరమైన అంశాలను పరిష్కరించకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సమంజసం కాదన్నారు. అవార్డు అందుకున్న ఉపాధ్యాయులందరూ వారు పనిచేసే పాఠశాలలలో మరింత కష్టపడి పనిచేసి, ఆ పాఠశాలల యందలి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. పోరుమామిళ్ల,బి.కోడూరు, కాశినాయన మండలాల ఎంఈఓ లు వెంకటయ్య, కొండిశెట్టి, రాజశేఖర్ రెడ్డి,సునీల్ కుమార్, మహమ్మద్ షఫీ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి.పరిమళ జ్యోతి,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కలసపాడు, కాశినాయన బి.కోడూరు, పోరుమామిళ్ల, బి.మఠం మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారులుగా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.బాలుడు,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లుకు శాలువా, పూలమాల మరియు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఈ అవార్డుతో తమపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్లు రవికేశవరావు, చంద్రహాసరెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ బాబు, పుల్లారెడ్డి, వెంకటరామయ్య, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మూర్తి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సౌజన్య కె జి బి వి స్పెషల్ ఆఫీసర్, మండల శాఖల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద చికాగో ప్రసంగం స్ఫూర్తిదాయకం

### బీజేపి జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద వారు చికాగోలో చేసిన చారిత్రాత్మక ప్రసంగం ఎంతో స్ఫూర్తిదాయకమని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి అన్నారు.కడప బీజేవైఎం ఆధ్వర్యంలో దిగ్విజయ్ దివస్ సంధర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జంగిటి మాట్లాడుతూ చికాగోలో “స్వామి వివేకానంద” చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి నేటికీ 132సంవత్సరాలు అయ్యిందని చెప్పారు. ఆయన ప్రసంగం భారత సంస్కృతి ని ప్రపంచానికి చెప్పిన రోజు “దిగ్విజయ్ దివస్” అని తెలిపారు. యువత స్వామి వివేకానంద ఆశయాల స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు , బీజేవైఎం ప్రధాన కార్యదర్శి సురేంద్ర, శివనాయక్,ఓబులేసు, శ్రీకాంత్ , సాయి ఈశ్వర్, మాచునూరు హరికృష్ణ, నివేద్ తదితరులు పాల్గొన్నారు.

# తార్‌మార్.. టక్కర్‌మార్!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో భూకబ్జాలు.. ఆక్రమణలు అధికమయ్యాయి. పార్టీలకు అతీతంగా కొంత మంది నేతలు వారికున్న డబ్బు పలుకుబడిని ఉపయోగించుకుని ప్రభుత్వ భూములను యథేశ్చగా ఆక్రమిస్తున్నారు. ప్రధానంగా బద్వేల్ రెవెన్యూ డివిజన్‌లో ఈ భూకబ్జాలకు అంతే లేకుండా పోయింది. తప్పుడు రికార్డులను సృష్టించడం, కొంత మంది అవినీతి అధికారుల అండతో రెవెన్యూ రికార్డులను తారుమారు చేయడం పరిపాటిగా మారింది. ఈ తరహా టక్కర్‌మార్ వ్యవహారం ఒకటి వెలుగులోకి వచ్చింది. పోరుమామిళ్ళ మండలంలోని రంగసముద్రంలో 542 సర్వేనంబర్‌లో 5 ఎకరాల భూమిని పులివెందుల పెంచలమ్మ, భర్త నడిపి నరసింహులుకు ప్రభుత్వం సాగుకు కేటాయించినట్లు తెలుస్తోంది. ఇదే 542 సర్వేనంబర్‌లో మరో 0.41 ఎకరాలు ఏడబ్ల్యు భూమి ఉంది. ఈ మేరకు రెవెన్యూ అడంగల్‌లో నమోదై ఉంది. అయితే సాగు కోసం పెంచలమ్మకు కేటాయించిన భూమి కూడా ఏళ్ళ తరబడి బీడుగా మిగిలిపోవడంతో గత ప్రభుత్వం ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఆర్టీసీ గ్యారెజ్ నిర్మాణం కోసం కేటాయించినట్లు తెలుస్తోంది. కానీ.. అక్కడ ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదు. అప్పటి నుంచి ప్రభుత్వ భూమిగా ఖాళీగా ఉండిపోయింది. కాగా, ఇటీవల పోరుమామిళ్ళ చుట్టుపక్కల స్థలాలు, భూములకు డిమాండ్ పెరిగింది. ధరలు విపరీతంగా పెరిపోయాయి. దీంతో ప్రభుత్వ స్థలాలపై కబ్జారాయుళ్ళ కన్నుపడింది. ఖాళీ జాగా కనిపిస్తే అందులో పాగా వేస్తున్నారు. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని రికార్డులను తారుమారు చేస్తున్నారు. 542 సర్వేనంబర్ వ్యవహారంలోనూ అదే జరిగినట్లు తెలుస్తోంది. అడంగల్‌లో పులివెందుల పెంచలమ్మ పేరుతో 5 ఎకరాలు, ఏడబ్ల్యు 0.41 ఎకరాలు కనిపిస్తుండగా ఆ రికార్డులను తారుమారు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 1బిలో మాత్రం 542 సర్వేనంబర్‌లో 5.54 ఎకరాలుగా ఉంది. ఇందులో రామాయణపు వెంకటసుబ్బమ్మ పేరుతో 2.71 ఎకరాలు, ఏ.వెంకటేశ్వర్లు పేరుతో 2.70 ఎకరాలకు పట్టాలు ఇచ్చినట్లు పొందుపరిచారు. ఇలా..అడంగల్, 1బిలో ఎందుకు తేడా ఉందని రెవెన్యూ అధికారులను ఆరా తీయగా వారు పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు. ఆర్టీసి గ్యారేజీ కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని అలా? ఎలా? ఇతరులకు కేటాయించారో? రికార్డుల్లో పొందుపరిచారో అంతుచిక్కడం లేదు. అలాగే ఎడబ్ల్యు భూమి 0.41 ఎకరాలు కూడా పట్టా కింద ఇచ్చేసినట్లు రికార్డుల్లో పొందిపరిచారు. ప్రస్తుతం ఈ భూమి విలువ అక్షరాల రూ.10 కోట్లకు పైగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

**చెరువుమట్టితో యదేశ్చగా చదును..**

ప్రస్తుతం ఈ భూమిలో స్థానిక చెరువు మట్టిని ట్రాక్టర్లతో తొలి చదును చేస్తున్నారు. ఈ మట్టి తొలకానికి కూడా ఎటువంటి అనుమతులు లేవు. ఇంతటి విలువైన ప్రభుత్వ భూమి ఆక్రణకు గురవుతున్నా స్థానిక రెవెన్యూ అధికారుల్లో చలనం లేదు. కళ్ళుమూసుకుని కాలక్షేపం చేస్తున్నారు. దీనిపై ఓ రెవెన్యూ అధికారిని ఆరా తీయగా తమకు ఎటువంటి ఫిర్యాదు లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచిద్దాం. తొందరెందుకు మిత్రమా! అంటూ సమాదానం చెప్పకుండా దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు.

**ఈ భూముల వ్యవహారంపై కలెక్టర్‌కు ఫిర్యాదు..**

ఇప్పటికే జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ భూఅక్రమాలపై సీరియస్‌గా ఉన్నారు. తప్పుడు రికార్డులతో ఆక్రమించుకుని దర్జాగా కబ్జా చేస్తున్న వారి బెండు తీస్తున్నారు. వచ్చిన ఆరోపణలపై నేరుగా విచారణ చేపట్టి అక్రమాలు జరిగాయని నిర్ధారణ అయితే వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే బద్వేల్ డివిజన్‌లోని పలు మండలాల్లోని కబ్జాదారుల చెరలో ఉన్న భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ పోరుమామిళ్ళ రంగసముద్రం భూముల వ్యవహారంపై దృష్టి పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆర్.వి. ఏస్థటిక్స్ దంత వైద్య శిబిరానికి విశేష స్పందన




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని బాలాజీ నగర్ నందు ఉన్న యూత్ హాస్టల్లో గురువారం నిర్వహించిన ఉచిత దంత,చర్మం జుట్టు వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సహకారంతో ఆర్వీ ఏస్థటిక్స్ కడప వారు శిబిరం నిర్వహించారు. వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి రిబ్బన్ కట్ చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో ఉచిత దంత పరీక్షలు,చర్మం,జుట్టు సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించిన ఆర్వీ ఏస్థటిక్స్ వారిని అభినందించారు. సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య చేస్తున్న సామాజిక సేవలు హర్షణీయమన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.ఆర్.వి ఏస్థటిక్స్ ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యులను సంప్రదించడం మంచిదన్నారు. దంతాలు, చిగుర్లు ఆరోగ్యంగా ఉంచుకోవాలని సూచించారు. తమ ఆర్వి ఏస్థటిక్స్ లో దంత,చర్మం,జుట్టు ఆరోగ్య సమస్యలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలను అందిస్తున్నామని తెలిపారు.ఆధునిక వైద్య సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కిన్ అండ్ హెయిర్ స్పెషలిస్టు రాధిక రెడ్డి,హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ వెంకట్, మై భారత్ గండ్లూరి ప్రేమానందం, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు వీర నరేష్,బాలరాజు ఆర్.వి ఏస్థటిక్స్ సిబ్బంది అదిల్, మహేశ్వరి పాల్గొన్నారు

# ప్రజా తీర్పుతో కూడా మారని వైసీపీ తీరు

### ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రజా తీర్పుతో కూడా వైసీపీ తీరు మారడం లేదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ సూపర్ సక్సెస్ అయిందని కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ చెప్పిన పథకాలను ప్రజలకు అందిస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. జగన్ కు రాజకీయ మనుగడ లేదని, 11 సీట్లతో ప్రజలు తీర్పు ఇచ్చిన ఆయన తీరులో మార్పు రాలేదని మండిపడ్డారు. బుధవారం ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని సాధారణ కౌన్సిల్ సమావేశ భవనంలో జరిగిన సమావేశానికి చట్టబద్ధత లేదని, ఈ సమావేశం విషయమై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ ఫోన్ ను కమీషనర్ తీయడం లేదని ఈ విషయమై కమిషనర్ క్షమాపణ చెప్పాలని కౌన్సిలర్లు సమావేశాన్ని జరగకుండా పదేపదే క్షమాపణ చెప్పాలని కోరడంతో సమావేశం జరగలేదని దాంతో అక్కడే ఉండి రాత్రి భోజనాలు చేశారని పదో తేదీ కమిషనర్ను రిక్వెస్ట్ చేసుకొని సమావేశాన్ని కానీ చట్టబద్ధత లేదన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు 12వ తేదీ వేలంపాట నిర్వహించనున్నట్లు దానికి సంబంధించి మున్సిపాలిటీ వారు ఒక ప్రకటనను కూడా విడుదల చేశారని వైసిపి వారు ఎగ్జిబిషన్ కి కౌన్సిల్ అనుమతి లేదని చెప్పడం సరైన విధానం కాదన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు మునిపాలిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ నుండి ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని తెలిపారు.

అదేవిధంగా వైద్య కళాశాలల నిర్మాణంలో జరగబోయే టెండర్ల విషయంలో జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరైన విధంగా లేవని టెండర్లు పొందితే అన్నిటిని రద్దు చేస్తానని చెప్పడం జగన్ తీరుకు అర్థం పడుతున్నట్లు తెలిపారు. పులివెందులలో ప్రజలు జగన్ ను కలిసేటందుకు పాసుల ఏర్పాటుపై ఆయన మండిపడ్డారు. సమస్యల కోసం ప్రజా ప్రతినిధులను కలవడానికి పాసుల జగన్ వైఖరి మార్చుకోకపోతే రాజకీయం మనదే లేదని జోష్యం చెప్పారు. మాజీ మున్సిపల్ చైర్మన్ వి ఎస్ ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# 17న చాపాడు మండల సర్వసభ్య సమావేశం



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము ఈనెల 17వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సభా భవనం నందు జరుపబడునని మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి వీర కిషోర్ తెలిపారు. కావునా మండలంలోని మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు మరియు సర్పంచ్‌లు ఈ సమావేశంనకు హాజరుకావలసినదిగా కోరారు. మండలంనకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అంశాలపైన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావలసినదిగా కోరారు. మండల స్థాయి అధికారులు వారి శాఖలకు సంబంధించిన నివేదికలను ఒకరోజు ముందే ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించవలసినదిగా కోరారు.

# విజ్ఞాన్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**యాజమాన్యం పై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలి**
**ఫామ్ హౌస్‌లో పాఠశాలా...?**
**ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్**
**డిఈఓ కార్యాలయం ఎదుట ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం కమలాపురం నియోజకవర్గం, వల్లూరు మండల పరిధిలో ఉన్న విజ్ఞాన్ స్కూల్ బస్సు రైల్వే బ్రిడ్జ్ వద్ద బోల్తా పడింది, దీనిలో 45 మంది పిల్లలు గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మొత్తం బస్సు రోడ్డు మార్గం దాటుకొని బ్రిడ్జ్ కల్వర్టు పైకి దూసుకుపోయి రైల్వే ట్రాక్ మీదకు పడేంతగా వేలాడిందంటే డ్రైవర్ నిర్లక్ష్యం ఏమాత్రం ఉందో ఆలోచించాలని, డ్రైవర్ మద్యం తాగి ఉండడం, ఫిట్నెస్ లేకపోవడం వలనే జరిగిందని తెలిపారు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, ఆటోలు, ఫిట్నెస్ లేని బస్సులలో యాజమాన్యం ఇష్టారాజ్యంగా పశువుల లాగా బస్సు పరిమితికి మించి ఎక్కించడం కారణంగానే ఈ ఘటన జరిగిందనన్నారు. నిన్న సాయంత్రం ఘటన జరిగితే విద్య శాఖ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.

# పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ పంచాయతీ ఇఓగా నాగభూషణం రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన ప్రముఖులు శాలువ కప్పి ఇఓ నాగభూషణం రెడ్డికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇఓ మాట్లాడుతూ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, వార్డు సభ్యులు, అన్ని పార్టీల నాయకులు, ప్రజల సహకారంతో వేంపల్లె ని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# పంచాయతీ అభివృద్ధికి కృషి చేయండి

**టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, ఇఓ నాగభూషణం రెడ్డిని కోరారు. గురువారం బాధ్యతలు చేపట్టిన ఇఓ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాలిహరి ప్రసాద్, దొంతు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు హెచ్ఐవి ఎయిడ్స్‌పై ఐ.ఈ.సి. క్యాంపెయిన్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఈ.సి. క్యాంపెన్ హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు,చికిత్స గూర్చి, చెడు వ్యసనాలు డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాల అలవాటుకు నో చెప్పండి. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ యాక్ట్ 2017, ఏ.ఆర్.టి మందులు, ఏపీశాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 150మంది హై స్కూల్ స్టూడెంట్స్ , ప్రిసిపల్ సుదర్శన్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి,ఔట్ రీచ్ వర్కర్‌లు పుష్ప రాజు, మేరీ, అనురాధ, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య, కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అరియర్ బిల్లుల చెల్లింపు గడువు పొడిగించాలి - యుటిఎఫ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** అరియర్ బిల్లులను ఖజానాకు సమర్పించుటకు గడువు పొడిగించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. గురువారం సాయంత్రం జిల్లా ఖజాన కార్యాల యంలో ఉప సంచాలకులు వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ అరియర్ బిల్లులు సమర్పించుటకు ప్రతి నెల ఆరో తేదీ నుండి పదవ తేదీ వరకు గడువు ఉండేదని అయితే ఈనెల కొన్ని అనివార్య కారణాల వల్ల 8వ తేదీ నుండి 15వ తేదీ వరకు గడువు పొడిగిస్తామని చెప్పినప్పటికీ పదవ తేదీతోనే ఆన్లైన్లో గడువు ముగిసినట్లుగా చూపుతున్నారని తెలిపారు. దీనివల్ల ఉపాధ్యాయులు ఉద్యోగులు అరియర్ బిల్లులు సమర్పించలేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కావున బిల్లులు సమర్పించుటకు 15వ తేదీ వరకు గడువును పొడిగించాలని కోరారు. ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ కొన్ని సాంకేతిక కారణాల వలన సమస్యలు తలెత్తాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి గడువు పొడిగించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఆర్యవైశ్య సభ నూతన కార్యవర్గం ఎన్నికలలో అవకతవకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆర్యవైశ్య సభ నూతన కార్యవర్గం ఎన్నికలలో అవకతవకలు జరిగాయని న్యాయవాది నాగ రాజేష్ ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య సభ ఎన్నికలపై కోర్టు స్టేటస్ కో ఉత్తర్వులు ఇచ్చిందని, ఆర్యవైశ్య సభ 2025 ం 28 సంవత్సరం నూతన కార్యవర్గ ఎన్నికకు సంబంధించి అవకతవకలు జరిగాయని జిల్లా కోర్టుకు వెళ్లామని వివరించారు. ఈ మేరకు నూతన కార్యవర్గం ఎక్కడా అధికారికంగా ప్రకటించుకోరాదని తీర్పు చెప్పిందన్నారు. అలాగే 24 వర్గాలలో ఏ వర్గంలోనూ కొత్త సభ్యులను, ఓటర్లను చేర్చరాదన్నారు. ఆడిటర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, న్యాయవాదుల వర్గంలో ఫేక్ ఓటర్లు వున్నారని కోర్టు దృష్టికి తేవడంతో ఆ వర్గానికి సంబంధించిన సభ్యుల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరాదని కోర్టు స్పష్టం చేసిందని వివరించారు.

# ఉపాధ్యాయులకు పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి

**డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం**



పులివెందుల, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 అనుసరించి 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు(7361 మంది), పోలీసులు(1821), గ్రూప్ 1 -గ్రూప్ 2 ఉద్యోగులకు(1800) పాత పెన్షన్ సాధనకై మహా నిరసన కార్యక్రమంలో భాగంగా పులివెందుల తాలూకా కేంద్రంలి నందు 2003- డీఎస్సీ ఉపాధ్యాయులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొని నల్ల బ్యాడ్జిలు ధరించి మహా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి నాగేశ్వరరెడ్డి, మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానం సి పి ఎస్ అమలు తేది 01-09-2004 కు ముందు నియామక నోటిఫికేషన్లు విడుదలై 01-09-2004 తదుపరి నియామకం జరిగి సి పి ఎస్ విధానంలో కొనసాగుతున్న సుమారు 11000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉపాధ్యాయతాలూకా కేంద్రం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో పులివెందుల అధ్యక్షుడు జగన్నాథ రెడ్డి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు శివశంకర్ నంద్యాల శ్రీనివాసులురెడ్డి విజయ వర్ధన్ రెడ్డి పెద్దిరెడ్డి విశ్వనాథరెడ్డి రాఘవేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు గురువారం ఎంపీడీవో వెంకటరమణయ్య తెలిపారు. ఈ సమావేశం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయం సభా భవనంలో జరుగుతున్నట్లు వివరించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల మండల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు.

# పలు గ్రామాలలో వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు

**లింగాల డాక్టర్ ప్రసన్నకుమార్**



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ లింగాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కొద్ది రోజులుగా వాతావరణ మార్పులు వలన మరియు వర్షాకాలం ఉన్నందువలన గురువారం వేలిదండ్ల, రామాపురం, గుణ కనపల్లె, గ్రామాలలో జ్వరాలు మరియు విరేచనాలు వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందు వల్ల ముందు జాగ్రత్తగా ఆ గ్రామాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు మరియు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. లింగాల పిహెచ్ లో సీజన్ వ్యాధులకు చేసి అన్ని పరీక్షలు అందుబాటులో కలవని డాక్టర్ ప్రసన్న కుమార్ అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. అలాగే ప్రతిరోజు కనీసం రెండు మూడు గ్రామాలలో మా సిబ్బందితో మెడికల్ క్యాంపు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండి వారికి పరీక్షలు నిర్వహించి ప్రజలకు మందులు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీధి కుక్కల నుండి రక్షణ కల్పించండి గ్రామ ప్రజలు



**కలసపాడు,మేజర్‌న్యూస్ :** కలసపాడులోనీ టైలర్స్ కాలనీలో వీధి కుక్క మూడేళ్ల చిన్నారి ఇమ్రాన్ బయట ఆడుకుంటుండగా ఒక్క సారిగా వీధి కుక్కలు వచ్చి ఇమ్రాన్ ను నోటితో ఒకదాని మీద ఒకటి లాక్కొని పోయి కరువు చుండగా వెంటనే తల్లిదండ్రులు చూసి ఇమ్రాన్ పట్టుకొని వచ్చారు తల్లిదండ్రులు చూచి ఉండక పోయుంటే పిల్లవాడు పరిస్థితి చాలా ఘోరంగా ఉండేదని వారి తల్లిదండ్రులు తెలిపారువిధి కుక్కల నుండి కాపాడాలని టైలర్స్ కాలనీ ప్రజలు, కలసపాడులోని ప్రజలు కోరుతున్నారు.

# జగన్ పై రాజద్రోహం కేసు నమోదు చేయాలి

### రాష్ట్రంలో యూరియా కొరత లేదు – అధికారం వస్తుందని జగన్ పగటి కలలు

### టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిర్ణయం తీసుకుంటే మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ పై పెట్టుబడిదారులను బెదిరిస్తూ వార్నింగ్ ఇచ్చిన మాజీ సీఎం జగన్ పై రాజద్రోహం కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరతామని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి చెప్పారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా కోల్పోయిన వార్నింగ్లు ఇవ్వడం జగన్‌కే చెల్లిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానీయక, పరిశ్రమలు నెలకొల్పక, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వక, ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టి అధికారం కోల్పోయి ఇప్పుడు విష ప్రచారాలతో పెట్టుబడిదారులను రానివ్వకుండా చూస్తున్నారు అని జగన్ తీరుపై మండిపడ్డారు. టిడిపి అధికారంలో రైతులకు వ్యవసాయానికి యంత్రాలు అందివ్వాలని సిద్ధంగా ఉంచితే, అధికారంలోకి వచ్చిన వైసిపి పంపిణీ చేయక పక్కన పెట్టి నిరుపయోగంగా మార్చిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని, రైతుల పక్షాన వైసీపీ కార్యక్రమాలు కేవలం ఉనికి కోసమే అన్నారు. అమ్మఒడి 42 లక్షల మందికి గత ప్రభుత్వం ఇస్తే, తల్లికి వందనం పథకంతో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ అందించిన ఘనత ఈ ప్రభుత్వానితే అన్నారు. ఎన్నికల ముందు రెండు నెలల పెన్షన్‌ను అధికారంలోకి రాగానే నెలతో కలిపి మూడు నెలల పెన్షన్ అందించామని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించి, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. చెప్పిన హామీలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. ఒక్క అవకాశం అంటే అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన వైసీపీ కి,ప్రజలు అధికారం ఇవ్వరు గాక ఇవ్వరు. తిరిగి అధికారంలోకి వస్తామని కలలుగంటున్న జగన్ కళ, పగటికలే అన్నారు.

# జగన్మోహన్ రెడ్డి మాటలను సహించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరు

### సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు పై చేసినటువంటి లేరని అప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని టిడిపి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మీడియాకు అందించినటువంటి సమాచారం మేరకు ప్రభుత్వ యంత్రాంగం పై ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడడం తగదని, మీకు నోరు ఉందని ఏం మాట్లాడినా చెల్లుతుందని తన అనుకూల మీడియా ప్రచురిస్తుందని ముఖ్యమంత్రి పైన మరియు వ్యవసాయ శాఖ మంత్రిపైనా మాట్లాడినటువంటి మాటలు అనుచితమని బే షరతుగా వారికి క్షమాపణ తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికావాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమస్యలు ఏవైనా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అలాగే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేట్ రంగానికి అమ్ముకుంటుందంటూ చేస్తున్నటువంటి దుష్ప్రచారం తగదని, ఐదు సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పని చేసినటువంటి వ్యక్తికి పి పి మోడల్ విధానం పై అవగాహన లేకపోవడం బాధాకరమని కేవలం ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంపొందించుకు చేస్తున్నటువంటి చర్యలేనని, త్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యంలో వాటిని ఏర్పాటు చేయడం కోసం విధివిధానాలు ఏర్పాటు చేస్తున్నామని, పులివెందులలో మీరు నిర్మించినటువంటి మెడికల్ కళాశాల భవనాలు పూర్తయ్యాయని మీరు భావిస్తున్నారా కళాశాలకు అవసరమైనన్ని భవనాలు పూర్తి కాలేదని విద్యార్థులకు అవసరమైనటువంటి సౌకర్యాలను మరియు పరికరాలను అందుబాటులోకి తీసుకు రాలేదని, పులివెందుల పైన రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి దురుద్దేశం లేదని మీకంటే అధికంగా ప్రజల పైన ప్రేమ ఉంది కాబట్టే ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి చేయూతనిస్తున్నామని ఇప్పటికే వాస్తవాలను తెలుసుకుని జగన్మోహన్ రెడ్డి మాట్లాడితే బాగుంటుందని లేనిపక్షంలో తగిన సమయంలో ప్రజలు మీకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

# వృత్తిలో నిబద్ధత వ్యక్తి కొల్లూరు శ్రీనివాసరావు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** వృత్తిలో నిబద్దత, అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వర్తించి జిల్లా పోలీస్ శాఖ కు విశిష్ట సేవలందించి పదోన్నతిపై అదనపు ఎస్.పి (ఏ.ఆర్) గా బదిలీపై వెళ్లడం అభినందనీయమని జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ కొనియాడారు. ఎ.ఆర్ డి.ఎస్పీ గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల పదోన్నతి పొంది ఏ.ఆర్ అదనపు ఎస్పీ గా ప్రకాశం జిల్లా కు వెళ్లిన శ్రీనివాస రావు కు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ శ్రీనివాస రావు ను శాలువా కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందచేశారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గత ఏడున్నర కాలంలో శ్రీనివాస రావు ఎలాంటి చిన్న రిమార్క్ కూడా లేకుండా జిల్లాలో ఎంతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించారన్నారు. పలు కీలక సందర్భాల్లో ఎంతో ప్రొఫెషనల్ గా వ్యవహరించారన్నారు. తాను చూసిన టాప్ టెన్ పోలీస్ అధికారుల్లో శ్రీనివాసరావు ఒకరని, వృత్తి పట్ల ఆయన వైఖరి, అకుంఠిత దీక్ష, అంకితభావం ఎంతో ప్రశంసనీయమని, ఒక ఆల్ రౌండర్ గా విధులు నిర్వహించారని తెలిపారు. జిల్లాలో లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులతో సమన్వయంతో పలు సందర్భాల్లో ఏదైనా ఘటన జరిగే అవకాశం ఉందని ముందే పసిగట్టి ఎలాంటి ఘటనకు తావులేకుండా తగిన బందోబస్తు ను ఏర్పాటు చేసేందుకు కృషి చేశారన్నారు. తగిన బందోబస్తు ఆర్.ఐ లతో మంచి సమన్వయం చేసుకుంటూ ఏ.ఆర్ సిబ్బంది మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు కృషి చేశారని తెలిపారు. కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ప్రోత్సాహం, సహకారం మరువలేనిదని, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య సహకారం ఎప్పటికి మరువలేనన్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య మాట్లాడుతూ పదోన్నతిపై శ్రీనివాసరావు వెళ్లడం అభినందనీయమన్నారు. వృత్తి పట్ల అంకితభా వం, నిబద్ధత చూపే అతి కొద్ది పోలీస్ అధికారుల్లో శ్రీనివాసరావు గారు ఒకరన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ లు శివరాముడు, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్, ఆర్.ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, వర్మ, రామస్వామిరాజు, అప్పలనాయుడు, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ళ ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో అటవీశాఖ విధినిర్వహణలో స్మగ్లర చేతిలో అశువులు బాసిన అమరవీరులకు రేంజ్ సిబ్బంది వారి చిత్ర పటాలకు నివాళులు అర్పించారు. వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకొని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించి అటవీ సంపదను కాపాడుతూ మన కుటుంబాలను గుర్తు చేసుకొని ఉన్నతాధికారులకు తగిన సమయంలో సమాచారం అందించి స్మగ్లర్లు నుండి మన ప్రాణాలు కూడా కాపాడుకోవలసిన బాధ్యత కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు సెక్షన్ అధికారులు రమణ,రమణయ్య, డాగ్ స్క్వాడ్ హాసన్ భాష,బిట్ అదికారులు మరియు స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# దువ్వూరులో భారీ వర్షం..!

### 56.2 మీ.మీ వర్షపాతం – సుగాలి తండాకు రాకపోకలకు అంతరాయం



దువ్వూరు, మేజర్ న్యూస్: దువ్వూరు మండలంలో శుక్రవారం తెల్లవారుజామున భారీవర్షం కురిసింది.56.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని గణాంకాధికారి తెలిపారు. మండల పరిధిలోని దువ్వూరు, గుడిపాడు. చిన్నసింగనపల్లె, గొల్లపల్లె, చల్లబసాయపల్లె, మదిరేపల్లె, నీలాపురం, దాసరిపల్లె, రాంసాయినగర్, మూడిండ్లపల్లె, చింతకుంట, మిర్జాకాన్ పల్లె, కానగూడూరు, జిల్లెల్ల, ఏకోపల్లె, ఎంకుపల్లె, పెద్ద జొన్నవరం, ఎర్రబల్లె, మురళీనగర్, గోపులాపురం, బుక్కాయపల్లె, ఇడమడక తదితర గ్రామాల్లో భారీ వర్షం కురిసింది.56.2 మీ. మీ వర్షపాతం నమోదైందని మండల గణాంకాధికారి గురు వీర కుమార్ తెలిపారు. రైతులు చాలా రోజుల నుండి వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.అటు కేసీ కెనాల్, ఇటు తెలుగు గంగ కాల్వలకు నీరు రావడంతో రైతులు పంటలు సాగు చేశారు. అయితే గుట్ట కింద ప్రాంతాలలో చాలా మంది రైతుల బోరుబావుల్లో నీళ్లు ఇప్పుడు కూడా పెరగడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత రాత్రి కురిసిన వర్షానికి బోరు బావుల్లో నీటి మట్టం పెరుగు తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం ప్రజల్లో ఆనందం వ్యక్త పరిచింది. రానున్న రోజుల్లో బాగా వర్షాలు పడుతాయని రైతులు ఆశలు పెట్టుకున్నారు. వర్షం రాకపోవడంతో ఎండలు ఎక్కువై, అధిక ఉష్ణో గ్రత ఉండడంతో ప్రజలు అల్లాడి పోయారు.శుక్రవారం కురిసిన వర్షంతో మండలంలో చాలా గ్రామాల్లో చల్లని వాతావరణం ఏర్పడింది. వర్షం కురువడంతో పొలాల్లో నీరు నిలిచింది. అలాగే కుందూ నదికి కూడా వర్షపు నీరు భారీగా చేరింది. నదిలో జాలుగా పారుతూ ఉన్న ఫలంగా వరద నీరు పెరిగింది. మండలంలోని శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలనుంచి వర్షం మొదలు అయింది. అయితే కొంత మంది రైతులపంటలకు నష్టం కాగా రైతులు ఆందోళన చెందుతుండగా, మరో వైపు వర్షం కురవడంతో వాతావరణం చల్లబడిందని ప్రజలు వేడి నుంచి ఉపశమనం పొందామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీలాపురం గ్రామపంచాయతీలోని తండాకు వెళ్లాలంటే తెలుగు గంగ నీరు ప్రవాహం తో పాటు రాత్రి కురిసిన వర్షానికి వంక పూర్తిగా పారుతున్నందున ఆ దారి లో వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో 86 లక్షల రూపాయలతో సుగాలి తండాకు రోడ్డు వేస్తామని అధికారులు హామీ ఇచ్చినా ఇంతవరకు రోడ్డు వేయకపోవడంతో సుగాలి తాండవాసులు చాలా ఇబ్బందులు గురవుతున్నారు.ఏది ఏమైనా ఉన్నట్టుండి ఒక్కసారిగా వర్షం కురవడంతో అటు ప్రజలు, ఇటు రైతులు ఆనందంలో మునిగి తేలుతున్నారు.

## పంచాయతీ అభివృద్ధికి కృషి చేయండి

### టిడిపి మైనారిటీ నేత తెలంగాణ వలి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఇఓ నాగభూషణం రెడ్డిని, టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి కోరారు. గురువారం బాధ్యతలు చేపట్టిన ఆయనను కలిసి శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. గత ఆరు నెలలుగా రెగ్యులర్ ఇఓ లేనందున పంచాయతీ దుస్థితి దుర్భరమైందని, ప్రత్యేక చొరవతో ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విన్నవించారు. ప్రజలు, నాయకుల సహకారంతో పంచాయతీని అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని ఇఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫయాజ్, సైఫుల్లా, పీరా, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలానికి 58 టన్నుల యూరియా

### వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలానికి 58 టన్నుల యూరియా చేరిందని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మండలానికి 58 టన్నుల యూరియా మంజూరైన యూరియా రైతు సేవా కేంద్రాలకు అనగా కానగూడూరు 10 టన్నులు, పెద్ద జొన్నవరం 10 టన్నులు, ఎం ఎర్రబెల్లి, గోపులాపురం,బల్లకివారిపల్లి గ్రామాలకు 20 టన్నులు, మరియు మన గ్రోమోర్ సెంటర్ కు 9 టన్నులు, ప్రవేట్ డీలర్లకు 9 టన్నులు మంజూరైనది. ఈ యూరియాను శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఆయా గ్రామాల్లో ఉండే రైతులకు మాత్రమే పంపిణీ చేయబడుతుందని తెలిపారు. యూరియా కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రం దగ్గరికి ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ తప్పకుండా తీసుకెళ్లవలెను అని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

## 14 న పట్టణం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 14 ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో జిల్లాస్థాయి అండర్ 14-16 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై అప్సర్ భాషా ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్ 14 విభాగంలో బాలబాలికలకు (15/10/2011 - 14/10/2013) మధ్య తేదీలలో పుట్టిన వారికి ట్రియాథ్లోన్ (ఏ) 60 మీటర్ల లాంగ్ జంప్, హై జంప్, ట్రియాథ్లోన్ (బి) 60 మీటర్ల లాంగ్ జంప్, బ్యాక్ త్రో, ట్రియాథ్లోన్ (సి) 60 మీ, లాంగ్ జంప్, 600 మీటర్లు, కిడ్స్ జావెలిన్ అండర్ 16 విభాగంలో బాలబాలికలకు (15/10/2009 - 15/10/2011) మధ్య తేదీలలో పుట్టిన వారికి 60 మీటర్ల, 600 మీటర్ల లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, జావెలిన్ త్రో క్రీడా పోటీలు నిర్వహించబడునని వివరించారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని, ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని సెప్టెంబర్ నెల 27,28,29వ తేదీలలో ఏలూరులో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపీగా చేపడుతారని స్పష్టం చేశారు. ఇందులో 12 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనాలని, వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికెట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుంది విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని తెలిపారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 సంప్రదించాలని సూచించారు.

## నేడు పులివెందులలో ఉద్యోగ మేళా

కడప టౌన్, మేజర్‌న్యూస్: జిల్లా ఉపాధి కార్యాలయం కడప ,ఏపిఎస్డీసీ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీన ఉదయం 9 గంటలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ నగిరిగుట్ట ఔటర్ రింగ్ రోడ్ పులివెందుల ఆందు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఏ.సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 ప్రముఖ కంపెనీలతో ఉద్యోగ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా కంపెనీలలో వివిధ హోదాలలో పనిచేయుటకు ఏడవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులన్నారు. 18 నుంచి 40 సంవత్సరాలు వయస్సు ఉన్నవారు అర్హులని తెలిపారు.

# స్వామి వివేకానందుని స్ఫూర్తితో ఆశయాల సాధన



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని వారి పుస్తకాలను చదువుతూ ముందుకు వెళితే విద్యార్థులు వారి ఆశయాలను సాధించడంతో పాటూ దేశ భవిష్యత్తును నిర్మించవచ్చని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి అనుపమా నందాజీ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రాలు విభాగం లో జరిగిన యూనివర్సల్ బ్రదర్హుడ్ డే (సార్వత్రిక సోదరుల దినోత్సవం) కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా హాజరైన రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి అనుపమా నందజీ మాట్లాడుతూ స్వామి వివేకానంద వారు 1893 సెప్టెంబర్ 11వ తేదీన ప్రపంచ మతాల పార్లమెంటులో మన దేశ సంస్కృతి గురించి మాట్లాడిన సందర్భంగా యూనివర్సల్ బ్రదర్ హుడ్ డే ని ప్రతి సంవత్సరం ప్రపంచం మొత్తం నిర్వహించు కుంటున్నామన్నారు. విద్యార్థులందరూ వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా హాజరైన వైవీయూ కులసచివులు ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని మతాలు ఉన్నా వసుదైవక కుటుంబంలా కలిసి ఉండాలన్నారు., సర్వేజనా సుఖినోభవంతు అని చెప్పిన టువంటి దేశం ఏదైనా ఉందంటే అది ఒక భారత దేశం మాత్రమేనన్నారు. యువత వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకొని మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించుకొనుటకు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన బి శివరామిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద చికాగో సభ కు హాజరైన విధానము ప్రసంగం గురించి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రాల విభాగ అధిపతి డాక్టర్ కే రామసుబ్బారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో వైవియూ టీచింగ్, నాన్ టీచింగ్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు..

# దళిత యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలి

### దళిత మిత్ర సంఘం వ్యవస్థాపకులు కైపు రామాంజనేయులు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని దళిత యువతీ, యువకులకు తక్షణమే బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగాలు కల్పించాలని,స్వయం ఉపాధికి రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపకులు కైపు రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నగరంలోని అంబేద్కర్ నగర్ నందున్న దళిత మిత్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ దళిత యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దళిత యువత నిరుద్యోగం నివారణ,రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్య చదివిన దళిత యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బ్యాంక్ తో సంబంధం లేకుండా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఎస్సీ బాక్లాగ్ పోస్టులు విడుదల చేయాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. స్వయం ఉపాధి ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నారు.దళిత యువత కోసం ప్రత్యేక స్టార్టప్ పథకాలు, పరిశ్రమల్లో ప్రత్యేక రిక్రూట్‌మెంట్ డ్రైవ్స్ ఏర్పాటు చేయాలన్నారు. దళిత యువతకు ప్రత్యేక కోటా కింద నిరుద్యోగ భృతి ఇవ్వాలని విన్నవించారు. "దళిత యువతకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన లభిస్తేనే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని చెప్పారు. ప్రభుత్వం ఈ సమస్యలను అత్యవసరంగా పరిగణించాలి" అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మురహరి ప్రవీణ్ కుమార్, కడప నగర అధ్యక్షుడు కైపు ప్రసాద్ ,దళిత మిత్ర యువజన విభాగం గౌరీ శంకర్, కడప నగర ఉపాధ్యక్షుడు సాయి పవన్ కుమార్, కడప నగర ప్రధాన కార్యదర్శి కైపు దేవాంజనేయులు,కడప నగర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరంగా వుంచాలి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** చిన్నారులను మొబైల్ ఫోన్లకు దూరంగా వుంచాలని ఆప్తాల్మిక్ ఆఫీసర్ కేజే రఘురాం రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక వైవిఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో గత నాలుగు రోజుల నుంచి స్కూల్ ఐ స్క్రీనింగ్ ప్రోగ్రాంలో ఆప్తాల్మిక్ ఆఫీసర్ కేజే రఘురాం రెడ్డి పిల్లలందరికీ కంటి పరీక్షలు చేసి 106 మందికి దృష్టిలోపం ఉన్నట్లు నిర్ధారించారు. వారందరికీ ఉచితంగా కడప డిఎంహెచ్ఓ నాగరాజ్ ఆదేశానుసారం డిస్టిక్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ మాధవి లతా ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు ఇస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 3% దృశ్యలోపం అర్బన్ ప్రాంతంలో సెవెన్ టు ఎయిట్ పర్సెంట్ దృష్టిలోపం ఉంటుందని కానీ ఈ స్కూలులో 12 శాతం కంటే ఎక్కువ దృష్టిలోపం ఉందని తెలిపారు. అందువలన మంచి పోషక విలువలు కూడిన ఆహారంతో పాటు సరియైన వ్యాయామం చేయాలని తెలిపారు అలాగే మొబైల్ ఫోన్స్ ఎక్కువ వాడడం వలన ఈ దృష్టిలోపం ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని కూడా తెలిపారు అలాగే ప్రేయర్ టైంలో పిల్లలందరికీ దృష్టిలోపాలు, కళ్ళకు సంబంధించిన అన్ని రకాల జబ్బుల గురించి వివరించారు మరి ముఖ్యంగా దేశంలో దాదాపు 10 లక్షల మంది కార్నియల్ బ్లైనస్ తో బాధపడుతున్నారని ఇది ప్రతి సంవత్సరము వేలల్లో పెరుగుతున్నారని కానీ కార్నియాల సేకరణ చాలా తక్కువగా ఉందని ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయాలని కోరారు. ఈ నేత్రదానం కులమతాలకు అతీతంగా వయసుకు సంబంధం లేకుండా కార్నియా బాగా ఉండేవాళ్లు ఎవరైనా నేత్రదానం చేయొచ్చని చేయాలనుకునేవారు మరణించిన 4 నుంచి 6 గంటల లోపల మాత్రమే నేత్రాలను ఇవ్వవలసి ఉందని, కావున ముందుగానే వారి బంధువులకు వారి కుటుంబ సభ్యులకు తెలియపరచవలసిన అవసరం ఉంటుందని తెలిపారు. ఈ ఈ కార్నియల్ బ్లైండ్నెస్ అనేది ఏదైనా దెబ్బలు తగిలినప్పుడు గాని కంటికి గాయాలు అయినప్పుడు గానీ కొన్ని ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు గానీ విటమిన్ ఎ లోపం ద్వారా కార్నియా పూర్తిగా తెల్లగా మారిపోయినప్పుడు ఇంకా కెమికల్స్ ఏమైనా కంట్లో పడినప్పుడు ఈ కార్నియా బ్లైండ్నెస్ అనేది వస్తుందని తెలిపారు హెపటైటిస్ బి మరియు సి సేప్టీ సేమియా రేబిస్ రేబిస్ వ్యాధి ఉన్నవారు నేత్రదానానికి అనర్హులని తెలిపారు ఈ కార్యక్రమంలో వైవిఎస్ స్కూల్ హెడ్ మాస్టర్ విజయభాస్కర్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి, ఏఎన్ఎం శిల్ప, ఆశా వర్కర్ తులసి పాల్గొన్నారు.

## ఛిద్రంగా మారిన కాలిబాట



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ :** స్థానిక ఫ్లైఓవర్ వంతెన పై నిర్మించిన కాలిబాట ఛిద్రంగా మారింది. వాహనాల రాకపోక లతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాం తంలో పాదచారులు ఈ కాలిబాటను వినియోగిస్తుంటారు. వంతెనపైన ఉన్న కాలి బాటలోని సిమెంట్ పలకలు విరిగి పోవడంతో పాటు గోతులు కూడ ఏర్పడ్డాయి. దీంతో పాదచారులు నడవ డానికి ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వృద్ధులు ఫుట్ పాత్ పై నడుస్తూ పడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు కాలిబాటకు మరమత్తులు చేయించా లని నగరవాసుల కోరుతున్నారు.

# ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ రంతుకు ఘన సన్మానం



**కలసపాడు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ అభివృద్ధి కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ గా సాధనకారి రంతు నియమితులైన సందర్భంగా ఎగువ తంబళ్లపల్లె టిడిపి నాయకులు బారెడ్డి నారాయణరెడ్డి, మల్‌రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దయ్య శుభాకాంక్షలు తెలియజేశారు. కలసపాడు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకునికి ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ డైరెక్టర్ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, రితీష్ రెడ్డిలకు ధన్యవాదములు తెలుపుతున్నట్లు డైరెక్టర్ రంతు మీడియా ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఎగువ తంబళ్లపల్లె టిడిపి నాయకులు బరెడ్డి నారాయణరెడ్డి మలిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కలసపాడు జనసేన మండల నాయకుడు పెద్దయ్య దూలం మారుపల్లె పెంచలయ్య మండలం లోని టీడీపీ శ్రేణులు పెద్దఎత్తున సాధనకారి రంతును కలిసి శుభాకాంక్షలు తెలిపారు,

# షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణ పరిధిలోని పార్నపల్లి రోడ్డు నందు మొట్టమొదటగా కొలువైన శ్రీ శ్రీ సాయిబాబా ఆలయంలో గురువారం శుభప్రదంగా షిరిడి సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమానం ప్రధాన అర్చకుడు మురళి స్వామి ఆధ్వర్యంలో మహా గణపతి పూజ కాగడ హారతులు పంచామృత అభిషేకం సహస్ర నామార్చన అష్టోత్తర శతనామావళి తదితర పూజ కైంకర్యాల అనంతరం శిరిడి సాయి నాధుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఎంతో నమ్మకంతో ఈ షిరిడి సాయినాధుని ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని, భక్తుల సహాయ సహకారాలతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అన్నదాన కార్యక్రమానికి సహాయ దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవా కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి జెండా మాను దర్గాకు రూ.25వేలు విరాళం



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** బలపనూరు గ్రామంలో నిర్మించబోవు జెండామాను దర్గాకు సింహాద్రిపురం మండల వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి 25 వేల రూపాయల విరాళాన్ని ముస్లిం సోదరులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామం ముస్లిం కమ్యూనిటీ సోదరుల విజ్ఞప్తి మేరకు నూతనంగా నిర్మించబోయే జండా మాను దర్గా కు 25,000 వేల రూపాయలు విరాళంగా సింహద్రిపురం మండల అధ్యక్షుడు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అందజేసినందుకు అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయన సేవ భావాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేయడం శోచనీయం

**సంపద సృష్టి అంటే ఇదేనా..? - జీ.వో. నంబర్ 590ని రద్దు చేయాలి**

**డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి - మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరము చేస్తూ 9-9-2025న జీ. వో .ఆర్ .టీ.నంబర్ 590నీ జారీ చెయ్యడం శోచనీయం,దురదృష్టకరం అని రాజ్యసభ మాజీ ఎంపీ నరెడ్డి తులసిరెడ్డి,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. గురువారం పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద ఇంధుకు నిరసగా కాంగ్రెస్ శ్రేణులు నల్ల జెండాలతో,నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమము చేపట్టి, కళాశాల సూపర్నెంటుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడానికి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడైన స్వర్గీయ ఎన్టీఆర్ పూర్తి వ్యతిరేకము ,ఆయన ఆశయాలకు విరుద్ధముగా తెలుగుదేశం నాయకత్వం లోని కూటమి ప్రభుత్వంవ్యవహారించడం విడ్డూరం అని అన్నారు. ప్రైవేట్ యాజమాన్యం ఎమ్‌బిబిఎస్ సీట్లను కోట్ల రూపాయలకు అమ్ముకుంటుందనీ, తద్వారాప్రతిభావవంతులైనపేదవిద్యార్థులు వైద్య విద్యకు ధూరం అవుతారు అని వారు ఆవేదన వెలిబుచ్చారు. అధేవిదంగ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో కూడా రోగులకు ఉచిత వైద్యం అందదు అని వారు వాపోయారు. కాబట్టి పులివెందుల వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేస్తూ జారీ చేసిన జీవో నంబర్ 590ని రద్దు చేయాలనీ, ప్రభుత్వపరంగానే నిర్వాహించాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కాంగ్రెస్ నాయకులు బోనాల ఖాదర్,కల్యాణ్ రెడ్డి, నాగరాజు,చంద్రబాబు,వేంపల్లి మండల అద్యక్షులు బీగాల.రామకృష్ణ, చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులురెడ్డి, వేమయ్య,వేమ నాగరాజ,నరేంద్ర, బద్రీనాథ్, రాఘవయ్య, రవీంద్రనాథ్ రెడ్డి, ఉత్తన్న, అమర్, వినయ్, ఆదిల్,నాని,శివ,నాగరాజు తడితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు పరిశుభ్రత పాటించండి

## డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య



**బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసరాలు పరిశుభ్రత పాటించాలనిడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య తెలిపారు. బద్వేల్ మండలము తొట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిరివెంగళాపురం గ్రామ సచివాలయం పరిధిలోని తిరువెంగల పురం గ్రామం నందు గురువారంమెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు పైన, మాతృ శిశు సంరక్షణ పైన ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి డమైనది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ కొంతకాలంగా సీజన్లో వర్షాలు పడటం వల్ల మన ఇంటి చుట్టుపక్కల గుంతల యందు నీళ్లు నిలువున్నటు వంటి ఇంటి పరిసరాలలో దోమలు గుడ్డు పెట్టి, లార్వాగా అభివృద్ధి చెంది దోమలుగా పెరిగి రాత్రి సమయంలో మన యొక్క రక్తాన్ని పిలిచి డెంగు,మలేరియా, చికెన్ గున్యా జ్వరాలు వ్యాప్తి చెందునని కాబట్టి జ్వరాల త్రీ వ్రత ఎక్కువగా ఉన్నట్లయితే వెంటనే గ్రామంలో ఉన్నటువంటి హెల్త్ క్లినిక్ కు అక్కడ నుండి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ కు వచ్చి వైద్యం చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది, దోమల అభివృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండి పాత కుండలు, టైర్లు, రోళ్లు మొదలగు, అదేవిధంగా ఇంట్లో వాడినటువంటి కూలర్లు రిఫ్రిజిరేటర్స్ మొదలకు వాటిలో నీటి నిలువ ఉండకుండా చూసుకొని దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది అనంతరము ప్రతి ఇంటి యందు ఫీవర్ సర్వే లార్వా సర్వే పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షించి, గర్భిణీ స్త్రీలను బాలింతల సంరక్షణ ఆసుపత్రుల యొక్క కాన్పుల ప్రాముఖ్యతను గురించి 108,చంద్రన్న చికిత్స వైద్య సేవలను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించడమైనది, ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం పంచాయతీ కార్యదర్శి గ్రామం నందు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తేమ ప్రదేశాలలో బ్లీచింగ్ సున్నము మరియు లార్వా ఉన్నటువంటి నీళ్ల యందు ఆశా కార్యకర్తలు ద్వారా ఆ బెట్టు పిచికారి చేయించడం అయినది, ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ భీంగయ్య హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన రావు పంచాయతీ కార్యదర్శి ప్రసన్న ఏఎన్ఎం వాణిశ్రీ ఆశా కార్యకర్త కామాక్షి మరియు ప్రజలు పాల్గొనడం అయినది.

# నీలాపురం తండాకు ఆగిపోయిన రాకపోకలు

**నిండుగా ప్రవహిస్తున్న నీలాపురం వంక**

**వంక మీద కల్వర్టు నిర్మాణం కొరకు ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న గ్రామ ప్రజలు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వంక నిండుగా ప్రమాదకరంగా ప్రవహించింది. తాండవాసులకు నీలాపురం గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. నీలాపురం గ్రామ రైతులు పొలాలకు వెళ్లాలంటే ఆ వంక దాటుకునే వెళ్లాల్సి ఉంది. కానీ పెద్ద వర్షం వచ్చినప్పుడల్లా వంక నిండుగా ప్రవహిస్తుండడంతో అటు నీలాపురం గ్రామ రైతులు మరియు తండావాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంక మీద కల్వర్టు నిర్మాణం మరియ నీలాపురం గ్రామం నుంచి తండా వరకు రోడ్డు నిర్మాణం కొరకు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నీలాపురం గ్రామ రైతులు మరియు తండావాసులు.ఎన్నో ఏళ్లుగా గత ప్రభుత్వల నాయకుల దృష్టికి తీసుకు వెళ్లినా కూడా పరిష్కారం కాలేదు. ఇప్పుడు అయిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ స్పందించి వెంటనే కల్వర్టు నిర్మాణం రోడ్డు నిర్మాణం చేపిస్తే ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని నీలాపురం గ్రామ రైతులు తండావాసులు తెలిపుతున్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ వాలంటీర్ల విశేష సేవలు

**ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆలోచనలతో అడుగులు వేసిన బొజ్జ మైసూరారెడ్డి బృందం**



పులివెందుల, మేజర్‌న్యూస్ : అనంతపురంలో జరిగినటువంటి సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రాం గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల నియోజకవర్గం నుండి కడప పార్లమెంటు కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి వారి ఆధ్వర్యంలో 80 మంది వాలంటీర్ల తో సభ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ అభిమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి కేటాయించినటువంటి గ్యాలరీలలో కూటమి కార్యకర్తలకు సహాయ సహకారాలు అందిస్తూ సభను విజయవంతం చేయడంలో వాలంటీరు విశిష్ట సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వెంకటేశ్వర రెడ్డి, మహేష్, రమేష్ నరసింహారెడ్డి, రవి రెడ్డి తో సహా 80 మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణ మారుపేరు కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పనిచేయడానికి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్త లు వాలంటీర్లుగా వచ్చినటువంటి పార్లమెంట్ కార్యదర్శు బొజ్జ మైసూరా రెడ్డి రెడ్డి గారు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సాయిబాబా విద్యాసంస్థకు

# సి-ఫోర్ స్కూల్ ఎక్సెన్స్ అవార్డ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో వివాంటా (ద్వారకా) 7స్టార్ హొటల్ యందు 'సి-ఫోర్ స్కూల్ ఎక్సెన్స్ అవార్డు' కార్యక్రమం జరిగినది. ఇందులో ఇండియాలో 'బెస్ట్ బడ్జెట్ స్కూల్స్" సాయిబాబా హైస్కూల్ "12వ ర్యాంకు" సాధించడం జరిగినది. ఈ అవార్డును డా.కార్తికేయన్ (సి.బి.ఐ డైరెక్టర్), కె. శివ ప్రసాద్ (ఐ.ఎ.ఎస్.) వారి చేతుల మీదుగా సాయిబాబా విద్యా సంస్థల వైస్ చైర్మన్ యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి అందుకోవడం జరిగినది. ఈ సందర్భముగా సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "సి-ఫోర్" సంస్థ వారు ఇండియాలోని బడ్జెట్ స్కూల్స్ మా పాఠశాలకు 12వ స్థానం రావడం మాకు చాలా గర్వ కారణంగా ఉందని, రాబోవు రోజులలో మరింతగా విద్యార్థులను తీర్చిదిద్ది, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకొని ముందుకు పోతామని తెలియజేశారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ యం.వి. రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్ ఇండియాలో 12వ ర్యాంకు రావడం చాలా సంతోషమని ఈ సందర్భముగా పాఠశాల వైస్ చైర్మన్ సుధీర్ కుమార్ రెడ్డిని, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషిచేయాలని తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు విద్యాధరీ చిన్నారి దీపిక ఎంపిక




**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి కరాటి పోటీలలో పులివెందులకు చెందిన విద్యాధరి చిన్నారి ఎంపిక కావడం జరిగిందని విద్యాధరి పాఠశాల సీఈవో భాను ప్రకాష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా తెలియజేస్తూ 10/9/2025 వ తేదీన తేదీన ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించింది. వైయస్సార్ ఉమ్మడి కడప జిల్లాలో జరిగిన అండర్ 14 ఫస్ట్ విన్నర్ గా నిలిచి స్టేట్ గేమ్స్ కు సెలెక్ట్ అయిన దీపిక. పులివెందులలోని శ్రీ శ్రీ విద్యాధరి స్కూల్ నందు ఆరవ తరగతి చదువుతూ కరాటే గేమ్స్ కు సెలెక్ట్ అయింది. విద్యాధరి స్కూల్ సీఈఓ భాను ప్రకాష్ సార్. మరియు కరస్పాండెంట్ నాగరాజు. స్కూలు హెడ్మాస్టర్ స్కూలు జాకీర్ హుస్సేన్. కరాటే కోచ్ బి. శ్రీనివాసరావు, స్కూలు స్టాఫ్స్ మొత్తం ప్రోత్సహించి ఈ అమ్మాయికి వెన్నుదన్నుగా నిలిచారు. దీపిక అమ్మ లింగాల మండలంలోని వెలిదండ్ల స్కూల్ నందు హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేయుచున్నారు. తండ్రి విశాఖపట్నంలోని గ్రేహౌండ్స్ పోలీస్ సంస్థ నందు పనిచేయుచున్నారు.

## శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం స్కూల్

# నందు ఉచిత రక్త పరీక్షలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్స్ మోహన్ మరియు భాస్కర్ స్కూల్ లు విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు చేయించారు. విద్యార్థులకు ఇమ్యూనిటీ మరియు బ్లడ్ గ్రూపును ఉచితంగా రక్త పరీక్షలు చేయించి విద్యార్థులకు వారి వారి బ్లడ్ గ్రూపులను తెలియజేశారు. అనంతరం కరస్పాండెంట్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టిగా ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాల గురయ్య , సోషల్ మాస్టర్ ఖాదర్ బాషా, పదవ తరగతి ఇంచార్జ ఈశ్వర్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన రాష్ట్ర నూర్‌భాషా దూదేకుల సంఘం చైర్మన్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం చైర్మన్ ఓతూరు రసూల్ తాడేపల్లి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కలసి పలు సమస్యలపై ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గంలో పార్టీలో తీసుకోవలసిన కార్యాచరణలపై ఆయన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీలోని లోటుపట్లను ఆయనకు వివరించారు. దీంతో ఆయన ఆప్యాయంగా పలకరించి వినతిపత్రాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.

## అనంతసభలో కేంద్ర సాయం, జీఎస్టీ పై స్పందించని జనం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం బహిరంగ సభలో బిగ్గరగా ప్రకటించి ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలపాల్సిందిగా కోరినప్పటికీ ప్రజలు పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ స్పష్టం చేశారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదే పదే నరేంద్ర మోడీ పేరు ప్రస్తావించి దసరా పండుగకు వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు అందుబాటులో వస్తున్నాయని, ఇందుకు నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు చెప్పాలంటూ కోరారు. కానీ బహిరంగ సభలో పాల్గొన్న ప్రజల నుండి స్పందన పూర్తిగా కరవైందన్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ కలయికతో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజాస్పందన కరవైందని రుజువైందన్నారు. చంద్రబాబు నాయుడు గట్టిగా కేకలు వేస్తూ ప్రజలను నుంచి స్పందన రాబట్టేందుకు విఫలయత్నం చేశారని తెలిపారు. ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు మతోన్మాద శక్తుల ఉచ్చు నుండి బయటపడాలని కోరారు. కేవలం ప్రచార సభగా సూపర్ సిక్స్ సభ కొనసాగినట్లు ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, 41 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుగుట్ట శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదానం

### విశేష పూజలు నిర్వహించిన భక్తులు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం పరిధిలోని నల్ల గొండవారి పల్లె సమీపంలో నూతనముగా నెలకొల్పిన ఆవుగుట్ట శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామికి గురువారం పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరాలకా సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ గత ఐదు రోజుల క్రిందట కుక్కల దాడిలో వానరం (కోతి) మృతి చెందడం జరిగిందన్నారు. గ్రామానికి అరిష్టం జరగకుండా ఆవుగుట్ట సమీపంలో కోతినిపూర్చడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఊరికి మంచి జరిగేందుకు అక్కడ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్టిస్తే ఊరికి మేలు జరుగుతుందని చెప్పడంతో అక్కడ శ్రీశ్రీశ్రీ ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామిని ప్రతిష్టించడం జరిగిందన్నారు. స్వామివారికి 41 రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. అందులో భాగంగానే గురువారం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల యూట్యూబ్ హరి టీం సభ్యులు మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మురళి, పఠాన్, రాఘవేంద్ర, శ్రీనాథ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు పరిష్కరించండి

### బిజెపి నేత గాలి హరిప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి విన్నపం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ సమస్యల పట్ల చొరవతో పరిష్కారం చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. గురువారం గండి క్షేత్రానికి విచ్చేసిన మంత్రిని కలిసి పలు సమస్యలపై విన్నవించారు. ప్రభుత్వ ఆసుపత్రికీ చూట్టు ప్రక్కల ఉన్న గ్రామాల నుంచి వందల సంఖ్యలో వైద్యం కోసం వస్తుంటారని, అయితే గత ప్రభుత్వంలో చేపట్టిన విస్తరణ పనులు అర్థాంతరంగా ఆగిపోయినట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వైద్యం చేసేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. వీటిపై త్వరలోనే పరిష్కారం కోసం కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మిరెడ్డి, రామచంద్రారెడ్డి, దొంతుసుమన్, సునీల్, చంద్ర, రవి, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డికి జిల్లా ఎస్టియు ఘనంగా సన్మానం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గత నెలలో ఎకోపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తు పదవి విరమణ చేసిన చిరిపిరెడ్డి వీరారెడ్డిని ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి ఆర్థిక కార్యదర్శి గోశెట్టి రామమోహన్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఓబులం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులుకలసి పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్టియు నాయకులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వీరారెడ్డి విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ ఎస్ టి యు యూనియన్ ను బలోపేతం చేసేందుకు కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేమని వారు తెలిపారు. పదవి విరమణ పొందిన తర్వాత కూడా ఎస్టియు యూనియన్‌కు అందుబాటులో ఉండాలని వారు సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎస్టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరయ్య, నాగరాజు, పుల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఓ. సుబ్బారెడ్డి మైదుకూరు రీజినల్ రాష్ట్ర కౌన్సిల్ పాలకొండయ్య, వెంకటేశ్వర బాబు, రమేష్ బాబు, రవికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ సర్వీస్ పరిక్షలపై అవగాహన

### కెరిర్ లక్ష్యాలపై దృష్టి పెట్టండి - డైరెక్టర్ కుమారస్వామిగుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో గేట్, క్యాట్, జీమ్యాట్ ఇంజనీరింగ్ సర్వీస్ పరిక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం ట్రిపుల్ ఐటి పోటీ పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో కెరియర్ డెవలప్మెంట్ సహకారం, ప్రముఖ అంతర్జాల విద్యా వేదిక ఫిజిక్స్ వారిచే సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ భవిష్యత్ కెరీర్ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఫిజిక్స్ వాలా విద్యా సంస్థల అధ్యాపకులు ఆధార్ఫ రషీద్, రతన్ లు విద్యార్థులకు అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ప్లేస్మెంట్ అధికారి సుందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో భూ సమస్యలు పరిష్కారం కావాలి

### ఆర్డిఓ జాన్ ఎర్విన్

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలోని భూ సమస్యలను రెండు రోజుల్లో పరిష్కారం చేయాలంటూ రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ వెర్విన్ మండల రెవెన్యూ అధికారులకు హుకుం జారీ చేశారు. గత ప్రభుత్వంలోని జగనన్న భూ సర్వే లోని అపరిష్కృత భూ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదు అంటూ మండల రెవెన్యూ అధికారులపై మండిపడ్డారు. పందిళ్ళ పల్లె గ్రామ రైతులు పలుమార్లు మండల రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సమస్యలు పరిష్కారం కాలేదంటూ కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆర్డిఓ జాన్ ఎర్విన్ కమలాపురం మండలంలోని మొత్తం రెవెన్యూ అధికారులను పందిళ్ళపల్లి గ్రామంలో ఉంచి భూ సమస్యలు పూర్తయ్యేంతవరకు ఇక్కడే ఉండాలని మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి శివరాం రెడ్డి మండలంలోని మొత్తం సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# చీని కాయల మార్కెట్లో ఈ-నామ్ విధానం అమలు

### ఈ-నామ్ విధానంతో రైతులకు మంచి ధర - ఆర్డిఓ,మార్కెట్ యార్డ్ చైర్మన్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** మార్కెట్ యార్డ్ ఆవరణలోని చీనికాయల క్రయ, విక్రయాలలో ఈ-నామ్ విధానము అమలు ప్రారంభమైందని ఆర్డీవో చిన్నయ్య,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్ లు అన్నారు. గురువారం ఆర్డీవో చిన్నయ్య,వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్, హార్టికల్చర్ అధికారి రాఘవేంద్రారెడ్డి లు జిల్లా కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న చీనా కాయల వేలంపాటను పరిశీలించి, రైతులు, మండి వ్యాపారులు, దళారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ-నామ్ విధానంతో మార్కెట్ లో రైతులకు, వ్యాపారులకు,కొనుగోలుదారులకు ఆన్‌లైన్ ట్రేడింగ్‌ను సులభతరం చేస్తుందన్నారు. ఈనామ్ తో ఆన్లైన్ ట్రేడింగ్ వలన ఇండియాలో ఎక్కడి నుంచి అయినా కొనుగోలు చేయవచ్చన్నారు.చీనికాయల క్రయ, విక్రయాలలో పారదర్శకత ఉంటుందని,మధ్యవర్తుల దోపిడీని తగ్గిస్తుందని,దీనివల్ల రైతులు పండించిన



చీనీకాయలకు మంచి ధర లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది,రైతులు,వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మా వృత్తికి ఆటంకం కలిగిస్తున్నారు

### సీఐ కు వినతి పత్రం అందజేసిన నాయి బ్రాహ్మణులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల నాయి బ్రాహ్మణులు గురువారం సెలూన్ షాపులు (కటింగ్ షాపులు) మూసివేసి నిరసన తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి మా జీవన వృత్తి అయిన సెలూన్ షాపులకు వేరే కులస్తులు (అట్లూరు మండలానికి చెందిన ఎల్లారెడ్డి) పోరుమామిళ్లలో ఏర్పాటు చేస్తున్నారు. మా వృత్తికి ఆటంక కలిగిస్తున్నారని, తమ కుటుంబాలను రోడ్ల పాలు చేయుటకు చూస్తున్నారని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. మా కులస్తులు తప్ప వేరే వారు పెట్టడం మాకు ఇష్టం లేదు. అలా జరిగితే మేము ఎక్కడ కూడా శుభకార్యాలకు, కర్మకాండలకు వెళ్ళమని మూకుమ్మడిగా తెలిపారు.

# వేముల మండలం ఎంపిడిఓగా గంగాదేవి

### ఎంపీపీ తో కలిసి మండల అభివృద్ధికి కృషి ఎంపిడిఓ పి.గంగాదేవి



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం నూతన ఎంపిడిఓ గా పి.గంగాదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు.గత కొన్ని నెలలుగా వేముల మండలంకి పూర్తిస్థాయి ఎంపిడిఓ లేకపోవడంతో పులివెందుల ఎంపిడిఓ కృష్ణమూర్తి ఇంచార్జి ఎంపిడిఓగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తూ వస్తున్నారు. అయితే ఇటీవల పలువురికి పదోన్నతులు కల్పించడంతో చెన్నూరు ఏఓ (ఇంచార్జి ఎంపిడిఓ)గా విధులు నిర్వర్తిస్తున్న పి.గంగాదేవినీ వేముల మండలం పూర్తి స్థాయి ఎంపిడిఓగా నియమించారు.దీనితో వేముల మండలం ఎంపిడిఓ గా పి.గంగాదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఎంపిడిఓ గంగాదేవి మాట్లాడుతూ ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది సమయపాలన పాటించాలని, మండలంలోని సచివాలయం సిబ్బంది సకాలం లో విధులకు రావాలి అని ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అన్నారు.వేముల మండలం ను ఎంపీపీ నిధులతో ఎంపీపీ గంగాదేవి ఆదేశాలతో మరింత అభివృధి చేస్తాం అని అన్నారు.అంతకు ముందు ఎంపిడిఓ ను ఎంపీపీ భర్త చల్లా వెంకట నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనుల పై చర్చించారు.ముఖ్యం గా వేముల మండలం లో ఎక్కడ త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలి అని అన్నారు.సిబ్బంది అభినందనలు తెలిపారు.

# సేవకే ప్రతీకగా నిలిచిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్ధానిక రామేశ్వరం నందు నివాసముంటున్న గడ్డం వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు లేకపోవడంతో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, అహమ్మద్ హుస్సేన్, కుళాయి రెడ్డి, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళ మెడలో చైన్ లాక్కొని పారిపోయిన యువకుడు అరెస్ట్

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాలో రోజు దొంగతనాలు కలకలం సృష్టిస్తున్న తరుణంలో, చింతకొమ్మదిన్నె మండలంలో మరో ఘటన చోటుచేసుకుంది. మంగళవారం (09.09.2025) మధ్యాహ్నం 2:15 గంటల సమయంలో, అంగడి వీధి వైపు పోయే దారిలో రైల్వే బ్రిడ్జి సమీపంలో 60 సంవత్సరాల వృద్ధ మహిళపై యువకుడు దాడి చేసి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. వివరాల్లోకి వెళితే, నందలూరు మండలం, నల్లతిమ్మాయపల్లె గ్రామానికి చెందిన ఎర్రగొల్ల లక్షుమ్మ అనే మహిళ నడుచుకుంటూ వెళ్తుండగా, కాకర్ల ఆకాష్ (22) అనే యువకుడు ఆమెపై దాడి చేసి, మెడలో ఉన్న సుమారు 20 గ్రాముల బంగారు గొలుసు (మూల్యము రూ.1.60 లక్షలు) లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు, చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్ సి. ఐ.బి. బాల మద్దిలేటి నేతృత్వంలో పోలీసులు విచారణ చేపట్టి, నిందితుడిని శుద్ధించి, 11.09.2025 మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి గొలుసు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు ఆకాష్, రాజంపేట టౌన్ ఏ. బి. యన్. ఆర్. కాలనీలో నివసిస్తున్న విద్యార్థి. స్వగ్రామం కుప్పవారిపల్లె. అతడు చెడు వ్యసనాలకు బానిసై, ఇంటి వారికి తెలియకుండా అప్పులు చేసి, వాటిని తీర్చేందుకు ఈ దొంగతనానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. పోలీసులు ఆకాష్‌ను రాజంపేటలోని ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల ఈ చర్యపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# పంటల సాగుకు ఆటంకం

### మండలంలో 51.2 మిమి వర్షపాతం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: ఈ ప్రాంతంలో కురిసిన వర్షానికి పంటల సాగుకు ఆటంకంగా మారింది గురువారం తెల్లవారుజామున కురిసిన వర్షం రాజుపాళెం మండలంలో 51.2 మిమిగా నమోదయింది ఇప్పటికే సాగులో ఉన్న పత్తి కంది పంటలలో వర్షపు నీరు నిల్వ ఉంది మండలంలో విస్తారంగా వర్షం కురిసిందిగత నాలుగు రోజుల క్రితం మినుము జొన్న పంటలు సాగు చేశారు లోతట్టు భూముల్లో వర్షం నీరు ఉండడంతో మొలకకు ఇబ్బందిగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ప్రస్తుతం ఇంకా విస్తారంగా జొన్న మినుము పంటలు రైతులు సాగు చేయాల్సి ఉంది వర్షం రావడంతో పంట సాగు ఆలస్యంగా సాగు చేయాల్సి వస్తుంది ఇప్పటికేచాలామంది రైతులు ఈ పంటల సాగు చేసేందుకు ఎరువులను విత్తుకొని పంట సాగు కుసిద్ధంగా ఉన్నారు

# ఎస్.వి టైక్వాండో అకాడమీ 12 మంది విద్యార్థిని విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్వీ తైక్వాండో అకాడమీ నుండి 12 మంది విద్యార్థినీ విద్యార్థులు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ విభాగంలో కే జీవన, కే భరద్వాజ్, వి శివశంకర్ రెడ్డి, ఎం హరిశ్వర్ రెడ్డి, ఎం నీరజ, ఎం చాతుర్య, ఆర్ తేజస్విని, పి ముని చరిత, ఈ ధనిక, సురార్చిత, నారాయణ మూర్తి, సూర్యనారాయణలు ఈ బ్లాక్ బెల్ట్ ను సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ కరెస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఉన్నటువంటి చిన్న వయసు నుంచి పెద్ద వయసు వరకు మరియు మహిళలకు సపరేటుగా తమ తైక్వాండో అకాడమీ నందు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ శ్రీనివాసులు దగ్గరుండి పర్యవేక్షించి అందరికీ శిక్షణలో నైపుణ్యాలను నేర్పించడం జరుగుతుందని వివరించారు. కావున ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు పట్టణ ప్రజలందరూ కూడా వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోటా నందు రిజర్వేషన్ కూడా ఉంటుంది కావున స్పోర్ట్స్ నేపథ్యంలో ఉన్న వాళ్ళు కూడా ఎస్.వి తైక్వాండో అకాడమీ ద్వారా శిక్షణ తీసుకోవచ్చని తెలిపారు. మాట్లాడుతూ మాస్టర్ శ్రీనివాసులు ఎస్వీ తైక్వాండో అకాడమీ ద్వారా ఎంత మంది బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్ పొందడం ఆనందంగా ఉందని, కళాశాలలో చదివే విద్యార్థులు కూడా యూనివర్సిటీ టోర్నమెంటులో మెడల్ సాధించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కళాశాల డైరెక్టర్ పృధ్వి నారాయణ మరియు కడప శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్లను అందజేశారు.